క్లుప్తంగా

నగర సంకీర్తన



దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం, వెంకటాపురం గ్రామాలలో హనుమాన్ భక్తులు బుధవారం నగర సంకీర్తన నిర్వహించారు. వీధులలో హనుమాన్ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. వెంకటాపురంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మహ్మదాపురంలో బీజేపీ నియోజకవర్గ నాయకుడు రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరుకొండ కరుణాకర్, పొలడుగుల జీవన్‌కుమార్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

ఇన్వర్టర్ల అందజేత

గీసుకొండ : మండల పరిషత్ కార్యాలయ కంప్యూటర్ గదిలో విద్యుత్ అంతరాయాన్ని అరికట్టడానికి మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి సొంతంగా రూ.50వేలతో ఇన్వర్టర్లను అందించారు. ఈ మేరకు బుధవారం ఆయన వాటిని ప్రారంభించారు. ఎంపీపీ బీమగాని సౌజన్య, ఎంపీడీఓ వీరేశం, కర్ణకంటి రాంమూర్తి, ఏపీకో చంద్రకాంత్, ఈసీ శ్రీలత, షాజహాన్, రవీందర్‌రెడ్డి, శోభ పాల్గొన్నారు.

చేయూత

వరంగల్(పర్వతగిరి) : మండలంలోని వడ్లకొండలో 1997–98 ఏడో తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రుడు పంతంగి భిక్షపతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బుధవారం రూ.8వేల సాయం అందించారు. ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, వల్లందాసు రంగయ్య, ఎల్లయ్య, సాయిలు, రమేష్, రాజు, శీను పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

దుగ్గొండి : మండలంలోని బొబ్బరోనిపల్లి గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు వైభవంగా నిర్వహించారు. భూలక్ష్మి సమేత భువనేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ శంకేషి శోభాకమలాకర్, ఎర్ర ఆదిరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

భూమి పూజ

వరంగల్(పర్వతగిరి) : రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎంపీపీ లూనావత్ కమలపంతులు అన్నారు. ఈ మేరకు మండలంలోని అన్నారంషరీఫ్ గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు.

కులసంఘాల అభివృద్ధికి కృషి



రాయపర్తి : కులసంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, ఉపసర్పంచ్ గుడి యుగేంధర్‌రెడ్డి, వడ్డెర సంఘం అధ్యక్షుడు గుర్రం అశోక్, గుర్రం రమేష్, కృష్ణ, గుర్రం వెంకన్న, కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట : రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్యను హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో బుధవారం మున్నూరుకాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దామెరశెట్టి ఉత్తరయ్య, వరంగల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కౌన్సిలర్లు మినుముల రాజు, గందె రజితచంద్రమౌళి, నూకల కృష్ణమూర్తి, కడారి కుమారస్వామి, పంబి చంద్రమౌళి, కొలిశెట్టి పూర్ణచందర్, శీలం రమేష్, బండారి శ్రీలత, రమేష్ పాల్గొన్నారు.

అవగాహన

పరకాల : 18 సంవత్సరాలలోపు బాలబాలికల కోసం చైల్డ్‌లైన్–1098సేవలు 24 గంటల పాటు అందిస్తుందని ఆ సంస్థ హనుమకొండ జిల్లా సభ్యుడు బెజ్జంకి ప్రభాకర్ తెలిపారు. పరకాల బస్‌స్టేషన్‌లో చైల్డ్‌లైన్–1098 ఆధ్వర్యంలో ప్రయాణికులకు బాలల సేవలు, రక్షణ చర్యలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. అనాథ బాలలు, తప్పిపోయిన, పారిపోయిన వచ్చిన బాలలు, అక్రయ రవాణాకు గురయ్యే 18 సంవత్సరాలలోపు బాలబాలికల కోసం, బాల కార్మికుల సమాచారం, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులతో పాటు భౌతిక హింసకు గురైన బాలల రక్షణ కోసం 24 గంటల పాటు చైల్డ్‌లైన్–1098సేవలు అందిస్తుందని తెలిపారు.

దళారులకు ధాన్యం విక్రయించొద్దు



రాయపర్తి: మైలారం కొనుగోలు కేంద్రం వద్ద..



నర్సంపేట: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : రైతులు కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు వడ్లు, మొక్కజొన్నలను అమ్ముకోవాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం మార్క్‌ఫెడ్ అధికారులతో కలిసి మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పరామర్శించి ఎకరాకు రూ.10వేల నష్ట పరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షానికి తడుస్తున్న ధాన్యం, మక్కలు కొనుగోలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని, పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, మార్కెట్ అధికారులు, ఫాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

రాయపర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండలకేంద్రంతోపాటు మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూకం, గన్నీబ్యాగులు, టార్పాలిన్లు, తూకం కాంటాలను అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తడిసిన వడ్లను కొనేలా చర్యలు చేపడుతున్నట్లు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



వర్ధన్నపేట: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు



దుగ్గొండి: గిర్నిబావి సబ్‌స్టేషన్‌లో..

వర్ధన్నపేట : విద్యుత్ వినియోగదారులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, విద్యుదాఘాతాలు సంభవించే అవకాశాలు ఉంటాయని వర్ధన్నపేట ఏడీఈ ప్రశాంత్ అన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం మండలంలోని ఇల్లంద రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో విద్యుత్ తీగలు తెగిపోయే అవకాశం ఉంటుందని, అదే విధంగా సపోర్టు తీగలకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అధికారులకు, సిబ్బందికి వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

ఇల్లంద ఎస్సీ కాలనీలో అవగాహన

ఇల్లంద గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏడీఈ ప్రశాంత్ అధికారులు, సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో సబ్ ఇంజనీర్ దయాకర్, సురేష్, ఎస్ఎల్ఐ ఎండీ బాస్కర్, వేణుమాధవ్, లక్ష్మన్, ఐలయ్య, సుమన్, శంకర్, నాగరాజు, సురేందర్, రజినిరెడ్డి రైతులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను ఆదా చేద్దాం..

దుగ్గొండి : ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను ఆదా చేయాలని ఏఈ సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ భద్రత, పొదుపుపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనుమతి లేని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్లకు ఫీజులు వేయడం, విద్యుత్ వీధి దీపాలను సరిచేయడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలను, సపోర్టు తీగలను పట్టుకోవడం ప్రమాదమన్నారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ పాష, లైన్‌మన్లు అజయ్, ఎడ్ల రాజు, బలభద్ర రాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించి, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అడ్డుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ ఉమారాణికి సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులకు గుజ్జుల ఉమా, పట్టణ కమిటీ సభ్యుడు గడ్డమీద బాలకృష్ణ, నాయకులు ఇప్ప సతీష్, కలకోటి అనిల్, జగన్నాథం, కార్తీక్, విలియంకేరి, నిమ్మల బోయిన రమేష్, తేలుకలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక



నెక్కొండ : ఎమ్మార్పీఎస్ (టీఎస్) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నమ్మిండ్ల చిన్నస్వామి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో గృహలక్ష్మి పథకం కింద మంజూరైన మూడు లక్షల ఇళ్లను నిరుపేద దళితులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాధికారమే లక్ష్యంగా దళితులు సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా తడుగుల జనార్దన్, ఉపాధ్యక్షుడిగా కనుకుంట్ల శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంద సురేష్, ప్రధాన కార్యదర్శిగా బాకి మదార్‌ను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వద్దూరి కుమారస్వామి, కొమ్ముల ఏసోబు, నాయకులు ఆరూరి మధుకర్, సింగం కిరణ్, బిర్రు యాకయ్య, పాలిశెట్టి విజయ్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చెన్నారావుపేట : ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే బీఎస్పీ తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుర్రి సాగర్, ఉపాధ్యక్షుడు ఒంటరి రాములు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్రవర్ణ నాయకులకు వెన్నులో వణుకు పుట్టే విధంగా బహుజన కుటుంబాల నుంచి ప్రతీ ఒక్కరు సభకు తరలిరావాలన్నారు. ఈ సభకు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరవుతారని అన్నారు. సకల జనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాటోత్ శేఖర్‌నాయక్, మంచాల వెంకటేశ్వర్లు, సందీప్, గణేష్, కోటేష్, అనిల్‌కుమార్, స్వర్ణలత, కోమల, మరియమ్మ, స్వాతిలతో పాటు పలువురు ఉన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై, తహసీల్దార్

వరంగల్(పర్వతగిరి) : రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు తప్పవని ఎస్సై దేవేందర్, తహసీల్దార్ కోమి హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని అన్నారంషరీఫ్ పెద్దతండా, సీత్యతండా, మోత్యతండా, కల్లెడ గ్రామాల్లో రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతులకు పోలీస్, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని వెంటనే తొలగించాలని, లేదా కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

వరంగల్(పర్వతగిరి) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండలంలోని మంగ్యావాల్యతండాలో బుధవారం గ్రామపార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. అనంతరం వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, నేతావత్ రమేష్, యూత్ అధ్యక్షుడు సంతోష్, లింగారెడ్డి, తిరుపతి, వీరన్న, మంగ్య నాయక్, చందు, తదితరులు పాల్గొన్నారు.

‘గీతబంధు’ ప్రవేశ పెట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

నర్సంపేట : రైతుబంధు మాదిరిగా గౌడ సంఘం గుర్తింపు ఉన్న ప్రతీ గీతకార్మికుడికి గీతబంధు వర్తింప చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో బుధవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కడో ఒక చోట గీతకార్మికులు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన, శాశ్వత వికలాంగులైన గీతకార్మికుడికి రూ.5లక్షల చెల్లించేలా జీఓ ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యం నర్సింహంగౌడ్, పశ్చిమడ్ల స్వామిగౌడ్, వెన్నెల రవిగౌడ్, కోటగిరి అరుణ్‌గౌడ్, నర్సింగంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాంగౌడ్, జిల్లా నాయకులు సాంబయ్యగౌడ్, వీరన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

భూ బకాసురుల నుంచి రక్షించండి

- ‘కుడా’ లేఅవుట్ ఉన్నా ఆక్రమిస్తున్నారు
- సీపీ రంగనాథ్ న్యాయం చేయాలి



సమావేశంలో గోడు వెళ్లబోసుకుంటున్న హరిహర ఎస్టేట్ కాలనీ ప్రతినిధులు

గీసుకొండ : ‘తాము సింగరేణి బొగ్గు గనుల్లో చెమటోడ్చి సంపాదించిన దాంతో ‘కుడా’ లేఅవుట్ ప్లాట్లను కొన్నాం. కొందరు భూ ఆక్రమణ దారులు తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్‌సార్ తమను రక్షించాలి’అంటూ హరిహర ఎస్టేట్ కాలనీ వాసులు వాపోయారు. బుధవారం కాలనీవాసులు విలేకర్ల సమావేశంలో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009లో హరిహర ఎస్టేట్ పేరుతో ‘కుడా’ మాజీ చైర్మన్ దండాపంతుల హరిహర ప్రసాద్ 158సర్వేనెంబర్‌లో 6.11 ఎకరాల భూమిలో 182ప్లాట్లను ‘కుడా’ లేఅవుట్ చేయగా తాము కొనుగోలు చేశామన్నారు. కొందరు ఇళ్లను నిర్మించుకోగా, మరికొందరి ప్లాట్లను అలాగే వదిలేశారని, అయితే అందులో 72ప్లాట్ల స్థలం మాదే అంటూ ఆడెపు మార్కండేయ, అతడి అనుచరులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, రెముడాల దామోదర్‌రెడ్డి, వేముల వెంకట సత్యనారాయణ, గూడెల్లి శ్రీనివాస్, ఆడెపు రమేశ్ తరచుగా కాలనీకి వచ్చి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇదే విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఆక్రమణదారులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. భూ ఆక్రమణదారుల వెనుక కొందరి పెద్దల హస్తం ఉందని, అందుకే వారు పెట్రేగి పోతున్నారని, తమ గోడును నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్‌కు విన్నవిస్తామన్నారు. తమకు ‘కుడా’ ప్లాట్లు అమ్మిన హరిహరప్రసాద్ తమను పట్టించుకోవడం లేదన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ గోడు వెళ్లబోస్తూ కన్నీటిపర్యంతం అయ్యారు. కాలనీ అధ్యక్షులు దారా ప్రవీణ్, సభ్యులు పల్నాటి శ్రీనివాస్, దారా భాస్కర్‌రావు, మణికంటి శ్రీరాంరెడ్డి, స్వాతి, లక్ష్మి, సౌందర్య, రాణి, రాజేశ్వరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నర్సంపేట రూరల్: క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, గీతకార్మికులు



నెక్కొండ: క్షీరాభిషేకం చేస్తున్న గీతకార్మికులు

నర్సంపేట రూరల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లు గీత కార్మికులకు రూ.5లక్షల ప్రమాదబీమాను ప్రకటించడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని రాజుపేట, ముత్తోజిపేట గ్రామ శివారులోని గౌడన్న సమక్షంలో బుధవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బానోత్ దస్రు, ఎంపీటీసీ వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ అజ్మీరా మేగ్యా, మోటూరి రవి, తాళ్లపల్లి రాంప్రసాద్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : గీతకార్మికుల సంక్షేమానికి గౌడబీమా పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండలంలోని మల్లంపల్లి, పొనకల్, లక్ష్మీపురం గ్రామాలలో గీతకార్మికులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. చందుగౌడ్, బండి జగన్, బొమ్మగాని వెంకటేశ్వర్లు, పిల్లల సురేష్, వేణు, అన్వేష్, సారంగపాణి, రవీందర్, సుమన్ పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : గీతకార్మికులకు రూ.5లక్షల ప్రమాద బీమా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని శనిగరంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గీతకార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతోందని తెలిపారు. అనంతరం సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహ ఏర్పాటు కోసం స్థలం పరిశీలించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సట్ల శ్రీనివాస్, తిప్పని లింగమూర్తి, రవీందర్, తోటకూరి దేవేందర్, చింతనూరి సూర్యనారాయణ, కక్కెర్ల కృష్ణ, సురేష్, సమ్మయ్య, గీతకార్మికులు పాల్గొన్నారు.

గీతకార్మికులకు ప్రమాదబీమా హర్షణీయం

నెక్కొండ : రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికుల ప్రమాద బీమా అందించడం హర్షణీయమని నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం గీతకార్మికులు, గౌడ సంఘం నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, గీతకార్మికులు తాళ్లపెల్లి చెన్నకేశవులు, కొయ్యడ శ్రీనివాస్, మార్క శ్రీనివాస్, కక్కెర్ల ఐలయ్య, గౌడ సంఘ నాయకులు కారింగుల సురేష్, యాదగిరి, నవీన్, రాములు, కొమురయ్య, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



దుగ్గొండి: మల్లంపల్లిలో..



నల్లబెల్లిలో..

మరో 20 ఏళ్లు బీఆర్ఎస్‌దే అధికారం

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు: తెలంగాణ రాష్ట్రంలో మరో 20 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో రూ.3.70కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ధర్మారెడ్డి బుధవారం ప్రారంభించి, మాట్లాడారు. ఆత్మకూరు గ్రామాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పెద్ద చెరువు నుంచి బ్రాహ్మణపల్లి చెరువుకు నీటిని విడుదల చేశామని ఇది రైతులకు ఉపయోగకరమన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివాలయ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు, వైస్ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాపని రవీందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వంగాల భగవాన్‌రెడ్డి, నత్తి సుధాకర్, భాషబోయిన సాగర్, బయ్య రాజు, కోఆప్షన్ మెంబర్ అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



గీసుకొండ: మాట్లాడుతున్న వెంకట్రాంరెడ్డి



ఖానాపురంలో..



సంగెంలో..

నర్సంపేట రూరల్ /ఖానాపురం /గీసుకొండ / సంగెం/ రాయపర్తి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఓపీఎస్‌లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తు బుధవారం ఆయా మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అలాగే తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె ఆరో రోజు కొనసాగింది. కాగా జేపీఎస్‌లు ట్విట్టర్ ద్వారా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు రెగ్యులర్ చేయాలని వేడుకున్నారు. నిరవధిక సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు పలువురు సంఘీభావం తెలిపారు.



నర్సంపేట రూరల్: సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు